ప్రజాశక్తి

మంగళవారం 8 జులై 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

రైతులతో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

బేళ్లను వెనక్కి పంపించొద్దు..

- ఆంక్షల పేరుతో రైతులకు అన్యాయం చేయొద్దు..
- రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-ఇంకొల్లు

కొనుగోలు కేంద్రానికి తెచ్చిన బర్లీ పొగాకు బేళ్లను బాగా లేవని, తేమ శాతం ఎక్కువగా ఉందనే ఆంక్షలతో వెనక్కి పంపించ వద్దని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం నాడు రైతుసంఘం ఆధ్వర్యంలో ఇంకొల్లు మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రైతుసంఘం నాయకులు సందర్శించారు. అక్కడ జరుగుతున్న అన్యాయాన్ని నిలదీశారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కష్ణయ్య మాట్లాడుతూ రంగు ఉన్న పొగాకును కూడా అతి తక్కువ ధరకు వేయడంపై అధికారులను ప్రశ్నించారు. సరైన ధరలు వేసి రైతుకు ఇబ్బంది లేకుండా చేయాలని అక్కడే నిరసన తెలిపారు. ఇంకొల్లు కేంద్రం ప్రారంభించి పది రోజులు దాటినా సన్న, చిన్న కారు రైతుల వద్ద ఉన్న ▶ 3లో

పొగాకు వేలంలో వ్యాపారుల దోపిడీ

- నిత్యం 20 శాతం బేళ్లు తిరస్కరణ
- సోమవారం నాటి సగటు ధరలు ఎస్‌బిఎస్‌లో రూ.226.34, ఎస్‌ఎల్ఎస్‌లో రూ.215.81

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పొగాకు వేలం కేంద్రాల్లో వ్యాపారుల దోపిడీ కొనసాగుతోంది. రైతులను కాపాడేందుకు ప్రభుత్వం ఇప్పటికీ సిద్ధంగా లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు మొక్కుబడిగా కేంద్రాలను సందర్శించి.. రైతులను ఆదుకుంటామని ప్రకటనలు చేశారు. ఆచరణలో ఎటువంటి చర్యల్లేవు. వేలంలో ధరలు పెరిగాయా? అంటే లేదు. ఇన్నాళ్లకు పొదిలిలోని ఒక కేంద్రంలో కేవలం ఒక్క రూపాయి మాత్రమే పెంచారు. అన్ని కేంద్రాల్లో గరిష్ట ధర రూ.280 ఉంది. ఈ కేంద్రంలో రూ.281 ఉంది. కొనుగోళ్లలో నిలువునా దోపిడీ కొనసాగుతోంది. వేలంలో పోటీ లేదు. వ్యాపారుల ఇష్టారాజ్యం నడుస్తోంది. వారిపై కేంద్రం నుంచి ఎటువంటి ఒత్తిడి లేదు. ఐటీసీ నేతృత్వంలోని వ్యాపారుల కూటమికి వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బర్లీ పొగాకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోంది. వర్జీనియా పొగాకు విషయం పట్టించుకోవడం లేదు. దీంతో కొనుగోళ్లు రోజురోజుకూ దిగజారుతున్నాయి. నిత్యం 20 శాతం బేళ్లను తిరస్కరిస్తున్నారు. మరో వైపు ధరల్లో మోసాలతో సగటు ధర పతనం అవుతోంది. సోమవారం నాడు ఎస్-ఎల్ఎస్‌లో 4498 బేళ్లు రాగా 3218 బేళ్లను కొన్నారు. 872 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. సగటు ధర రూ.215.81 ఉంది. ఇప్పటివరకూ కొనుగోళ్లకు సంబంధించిన సగటు ధర రూ.247.08 ఉంది. మొదటి రోజున ఈ సగటు ధర రూ.280 ఉండగా సోమవారం నాటికి రూ.247కు పడిపోయింది. గరిష్ట ధరలో మార్పు లేదు. ఇదే వ్యాపారుల మాయాజాలం.

ఇక ఎస్‌బిఎస్‌లో సోమవారం నాడు 5353 బేళ్లు రాగా 3,775 బేళ్లు కొన్నారు. 1,148 బేళ్లను తిరస్కరించారు. సోమవారం నాటి కొనుగోళ్లలో సగటు ధర రూ.226.34 ఉంది. ఇప్పటివరకూ సగటు ధర రూ.247.45 ఉంది. ఇక్కడా అదే తీరు. సగటు ధర పతనమవుతూ ఉంది. రోజు వారీగా కొనుగోళ్లలో ఎంత తక్కువగా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. అంటే గరిష్ట ధర ఇచ్చే బేళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. గరిష్ట ధరను చూపడానికే కొన్ని బేళ్లకు ఈ ధరను వేస్తారు. మిగతావన్నీ చాలా తక్కువగా వేయడం వల్లనే సగటు ధర దారుణంగా పడిపోతోంది. గరిష్ట ధరకూ, ▶ 3లో

సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం ఒంగోలులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు బస్టాండు నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన సభలో రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి.. వాటి స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమ్మెకు జిల్లాలోని ఉద్యోగులు కార్మికులు, ప్రజలందరూ కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ▶ 3లో

పాఠశాలల విలీనం పేరుతో దళితులను విద్యకు దూరం చేయొద్దు..

- వ్యకాసం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పాఠశాలల విలీనం పేరుతో దళితులను ప్రభుత్వ విద్యకు దూరం చేయొద్దని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ హనుమంతునిపాడు మండలంలో మొత్తం 15 స్కూళ్లు మూత వేస్తుండగా అందులో 12 స్కూళ్లు దళితవాడల్లోని స్కూళ్లుగా పేర్కొన్నారు. ఉన్న ఊర్లో స్కూలు మూసివేసి రెండు, మూడు కిలోమీటర్ల దూరంలోని వేరే గ్రామానికి చిన్నపిల్లలు నడిచి వెళ్ళటం అసాధ్యమైన పనని తెలిపారు. ఊరికి, ఊరికి మధ్యలో అనేక వాగులు, వంకలు చెరువులు ఉంటాయని, రవాణా సౌకర్యం పరిమితంగా ఉంటుందని, ఈ పరిస్థితుల్లో విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం సాధ్యమా.? అని ప్రశ్నించారు. ఆ దూరపు స్కూళ్లకు పంపలేక ప్రైవేటు విద్యను కొనలేక దళితుల బిడ్డలు చదువుకు దూరం అవ్వాల్సిన పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా తమ నివాస ప్రాంతంలోని పాఠశాలను మూసివేస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారని, విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారని, అయినా ప్రభుత్వం నుండి సానుకూలమైన స్పందన రాకపోవడంతో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టవలసి వచ్చిందన్నారు.

ధర్నాకు అధ్యక్షత వహించిన బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కిలోమీటర్ లోపు ఉన్న స్కూళ్లను విలీనం చేస్తామని చెప్పిన పాలకులు హనుమంతునిపాడు మండలంలో రెండు కిలోమీటర్ల పైగా ఉన్న ▶ 3లో

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం వేడుకలా నిర్వహించాలి

- కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశం పండుగ వాతావరణంలో వేడుకగా జరపాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఈ నెల పదిన జరగనున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహణపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశాన్ని జయప్రదంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారం పంపాలన్నారు. దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు గౌరవప్రదంగా వారిని ఆహ్వానించాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టడానికి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల జీవితాలను కాపాడటమే లక్ష్యం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,818 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో ఒకటి నుంచి పదోతరగతి వరకు 1,59,108 మంది విద్యార్థులు ఉన్నారని ▶ 3లో

పలకల పరిశ్రమ యాజమాన్యానికి ఊరట

కన్జర్వేషన్ ఫీజు రద్దు..

ప్రజాశక్తి-మార్కాపురం

గత ప్రభుత్వంలో విధించిన కన్జర్వేషన్ ఫీజును ప్రస్తుత ప్రస్తుతం రద్దు చేయడంతో మార్కాపురం డిజైన్ పలకల పరిశ్రమల అధిపతులు హర్షం వెలిబుచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని సన్మానించారు. మార్కాపురం ప్రాంతంలో ఒకప్పుడు వేలాది మందికి ఉపాధి కల్పించిన పలకల పరిశ్రమ ఉనికి కోల్పోయే దశలోకి జారుకుంది. ప్రభుత్వం మాత్రం ఇతర పరిశ్రమల మాదిరిగా రాయల్టీలు, ఇతర భారాలు వేయడంతో యాజమాన్యం మరింత నష్టాల్లోకి వెళ్లింది. ఈ క్రమంలో పదుల సంఖ్యలో పరిశ్రమలు మూతపడ్డాయి. గత ప్రభుత్వంలో మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా రాయల్టీతో పాటు కన్జర్వేషన్ ఫీజు పేరుతో రూ.170/- ఒక్కో టన్నుకు చెల్లించాలని నిర్ణయించింది. ఈ లెక్కన ఒక్కో లోడు రాయికి రూ.12 వేలు తగ్గకుండా కన్జర్వేషన్ ఫీజు చెల్లిస్తున్నారు. పలకల పరిశ్రమ పరిస్థితి ఆశాజనకంగా లేదని, యాజమాన్యం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇక్కడి పరిస్థితులను సంబంధిత మంత్రులకు వివరించారు. మార్కాపురం పలకల పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో గత ప్రభుత్వంలో విధించిన కన్జర్వేషన్ ఫీజును ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసింది. పైగా రాయల్టీ ఫీజు పెంచలేదు. దీంతో యాజమాన్యానికి కొంత ఊరట కలిగింది. ఈ మేరకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పలకల పరిశ్రమ అసోసియేషన్ తరపున సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వెన్నా పోలిరెడ్డి, గుప్తా ప్రసాద్, యక్కలి కోటి, మోరా వెంకటరెడ్డి, పిహెచ్ ఖాన్, పి లక్ష్మీనారాయణ, గోపి, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే 'కందుల'ను సత్కరిస్తున్న పలకల పరిశ్రమ యజమానులు

ఎబిఎం ఆస్తులపై తహశీల్దారు వివరణ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని ఎబిఎం ఆస్తుల వ్యవహారంలో జరుగుతున్న అక్రమాలపై 'ప్రజాశక్తి'లో ఆదివారం ఓ కథనం వెలువడింది. దీనిపై మార్కాపురం తహశీల్దారు కె చిరంజీవి వివరణ ఇచ్చారు. ఎబిఎఫ్ఎంఎస్ అనే సంస్థ అక్కడిరెడ్డి పుల్లారెడ్డి అనే వ్యక్తికి మార్కాపురం పట్టణంలోని సర్వే నెంబరు 399/1ఎలో 3,872 చదరపు గజాల భూమిని జిపిఎ చేసిందని తెలిపారు. ఆ భూమి హద్దులు చూపాలని కోరడంతో కొలతలు వేసి 2024 సెప్టెంబర్ 11వ తేదీన సర్టిఫికెట్ ఇచ్చినట్లు వివరించారు. ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని, ముడుపుల విషయం లేదని తేల్చి చెప్పారు.

నోటీసు
మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No: 258/2024.
Between: -
అవిలేలి శంకరరెడ్డి ...వాది
V/s
కంపా వెంకట రామాంజనేయులు
S/o రామయ్య, వయస్సు 55 సం
గవర్నమెంటు ఉద్యోగము ,
R/o సాయిబాబా మందిరం వెనుక వైపున,
VRO ఆఫీసు దగ్గర, విలేకరి కాలని,
కొత్తపేట పంచాయితి, వేటపాలెం మండలం, బాపట్ల జిల్లా, చీరాల D.M.C ....ప్రతివాది.
పై నంబరు దావాలోని వాది మీపై ప్రోనోటు బాకీ రాబట్టుకొను నిమిత్తము దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు ఎన్ని సార్లు పంపిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నంబరు దావాలో మీ హాజరు నిమిత్తము ది. 22-07- 2025 నకు వాయిదా అయి ఉన్నది. కావున పై తేదీన ఉదయం గం.10-30ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు గాని మీ వకీలు ద్వారా గాని హాజరయి మీ వాదనలను దాఖలు చేసుకొనని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
వాయిదా తేది : 22-07-2025.
చీరాల
ది: 07-07-2025. ఇట్లు
కోటిక ఉదయభాస్కర రావు
వాది తరపు న్యాయవాది
చీరాల.
Cell No: 9866208206.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA.No : 493/2024
in
OS No : 105/2024
Between :-
నీరు కట్టు కాళిదాసు ...... పిటిషనరు
మరియు
మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు.... రెస్పాండెంట్స్
To
R2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
R3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా
పై నెంబరు గల పిటిషన్ మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు I.A నోటీసులు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.15-07-2025న ఉ10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషన్ విచారించి తీర్మానించ బడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 15-07-2025
ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA.No : 492/2024
in
OS No :106/2024
Between :-
కేళం పద్మావతి ......పిటిషనరు
మరియు
మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు ... రెస్పాండెంట్స్
To
R2)మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
R3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా
పై నెంబరు గల పిటిషన్ మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు I.A నోటీసులు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.15-07-2025న ఉ10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషన్ విచారించి తీర్మానించ బడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 15-07-2025
ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూర

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA.No : 494/2024
in
OS No : 103/2024
Between :-
నూతలపాటి శ్రీనివాసరావు ...... పిటిషనరు
మరియు
మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు ... రెస్పాండెంట్స్
To
R2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
R3) మంగ నెల్లూరి అనీల్కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా
పై నెంబరు గల పిటిషన్ మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు I.Aనోటీసులు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.15-07-2025న ఉ10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషన్ విచారించి తీర్మానించ బడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 15-07-2025
ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA.No : 495/2024
in
OS No : 104/2024
Between :-
లక్కాకుల పోతురాజు ..... పిటిషనరు
మరియు
మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు .... రెస్పాండెంట్స్
To
R2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
R3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా
పై నెంబరు గల పిటిషన్ మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు IAనోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.15-07-2025నఉ10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషన్ విచారించి తీర్మానించ బడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 15-07-2025
ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 103/2024
Between :-
నూతలపాటి శ్రీనివాసరావు .... వాది
మరియు
మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు .... ప్రతి వాదులు
To
D2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
D3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా
పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.15-07-2025న ఉ10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించ బడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 15-07-2025
ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 104/2024
Between :-
లక్కాకుల పోతురాజు .... వాది
మరియు
మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు .... ప్రతి వాదులు
To
D2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
D3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా
పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.15-07-2025నఉ 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించ బడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 15-07-2025
ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 105/2024
Between :-
నీరు కట్టు కాళిదాసు ....వాది
మరియు
మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు .... ప్రతివాదులు
To
D2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
D3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా
పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావాసమన్లు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.15-07-2025నఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించ బడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 15-07-2025
ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

గ్రామ పంచాయతీ కార్యాలయం
అనంతవరం గ్రామము, యద్దనపూడి మండలం
ఆర్ఓసి నెంబర్ :7/25 **టెండర్ ప్రకటన** తేదీ :- 02- 07-2025
బాపట్ల జిల్లా, యద్దనపూడి మండలం, అనంతవరం గ్రామ పంచాయతిలో తేది 01-07-2025వ సంవత్సరం నుండి తేది: 30-06-2026 వ సంవత్సరం వరకు ఒక సంవత్సర కాలానికి పనిచేయుటకు గాను ఈ దిగువ తెల్పిన సిబ్బంది పనిచేయుటకు సీలు వేసిన టెండర్లను తేది: 10-07-2025 ఉదయం 11.00గం.ల వరకు ఈ దిగువ సంతకం దారు వద్దగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని అనంతవరం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండర్లను అదేరోజు అదే ప్రదేశములో ఉదయం గం.11.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా ఐటమ్ కు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి టెండరులో పాల్గొనవచ్చును. ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏకారణం చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శికి అధికారం కలదు. మిగిలిన విషయాలు ఆఫీసు పనివేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా వివరము	చెల్లించివలసిన ధరావత్తు మొత్తంరూ.
1	బిల్ కలెక్టర్ తేదీ :01-07-2025 వ సం నుండి 30-06-2026 సం.వరకు.	రూ.100/-
2	స్వీపర్ రోజు వారి కూలీ పని చేయుటకు తేదీ :01-07-2025వ సం.నుండి 30-06-2026 సం వరకు	రూ.100/-
3	ఎలక్ట్రీషియన్ తేదీ :01-07-2025వ సం.నుండి 30-06-2026 సం.వరకు	రూ.100/-
4	టర్న్ కాక్ తేదీ :01-07-2025వ సం. నుండి 30-06-2026 సం.వరకు	రూ.100/-
5	2025 -26 ఆర్థిక సంవత్సరం వరకు పీహెచ్ సామాగ్రి సప్లై చేయుటకు మరియు విద్యుత్ దీపములు మరియు ఎల్ఈడి సామాగ్రి సప్లై చేయుటకు	రూ.100/-

గమనిక :-1. పంచాయితీ నిధుల సమృధిగా ఉన్నప్పుడు మాత్రమే జీతాలు చెల్లింపులు చేయబడును.
2. టెండర్లకు సంబంధించిన ఏ విషయములోనైననూ ఏన్యాయ స్థానంలో ఫిర్యాదు చేయరాదు.
3. పంచాయితి కార్యాదర్శిగారిచే ఎప్పటికప్పుడు జారీ చేయబడు ఆదేశాలను టెండరుదారు తప్పక పాటించవలెను.
సం/-**దోప్పలపూడి మోహన్బాబు**,పంచాయతి కార్యదర్శి,అనంతవరం యద్దనపూడిమండలం,బాపట్ల జిల్లా.

వేడుకలా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. విద్యార్థి మిత్ర బహుమానాలను అందుకున్న విద్యార్థులంతా నూతన దుస్తులు ధరించి పాఠశాలకు హాజరు కావాలన్నారు. జూనియర్ కళాశాలలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. 'ఏక్ పేడ్ మాకే నామ్' (అమ్మ పేరుతో ఒక మొక్క) విద్యార్థులు నాటేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. పాఠశాలల ప్రాంగణాలు లేదా ఇళ్ల వద్ద నాటే మొక్కల బాధ్యత విద్యార్థులదేనన్నారు. విద్యార్థులకు అవసరమైన మొక్కలు సిద్ధంగా ఉంచామని, మంగళవారం నాటికి నర్సరీల నుండి ఆయా మండలాలకు చేరుతాయన్నారు. వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాలని సూచించారు. తల్లికి వందనం పథకం కింద నగదు పంపిణీ ప్రక్రియ జిల్లాలో జరుగుతోందన్నారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లో విద్యార్థుల ప్రగతి నివేదిక, హెల్త్ కార్డుల పంపిణీ చేపట్టాలన్నారు. షైనింగ్ స్టార్ అవార్డులు పొందిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులను పిలిపించి వేదికపై మాట్లాడించాలన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా ఈ కార్యక్రమాన్ని సమర్ధంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశాలలో ముందస్తుగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. పండుగ వాతావరణంలో సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో డిఇఒ పురుషోత్తం, ఎస్ఎస్సి ఏపీసి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఒ ప్రభాకర్ రావు, అటవీశాఖ అధికారి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేశారు ఏఐఎఫ్‌టియు (న్యూ) జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు ఐక్యఉద్యమం తప్ప మరో మార్గం లేదన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యోగులందరు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల, పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, బివి రావు, జి.శేషయ్య, సిహెచ్.రాంబాబు, మున్వర్‌బాషా, సలార్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కల్పన, సిహెచ్.చిరంజీవి, క్రిష్ణమోహన్ పాల్గొన్నారు

పొగాకు వేలంలో వ్యాపారుల దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

సగటు ధరకూ కిలోకు ఎస్ఎల్ఎస్‌లో రూ.65, ఎస్‌బిఎస్‌లో రూ.55 వరకూ తేడా ఉంది. ఈ ధరల్లో వ్యత్యాసాలే వ్యాపారుల మోసాలకు నిదర్శనం. ఇవన్నీ కనిపిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పొగాకు బోర్డు ప్రేక్షకపాత్ర పోషిస్తోంది. వ్యాపారులను పూర్తిగా వదిలేశారు. పోటీని పెంచితే తప్ప రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా లేదు.

సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి సిఐటియు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పమిడి వెంకట్రావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధంగా ఉన్న కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు, మండల నాయకులు బి ఓబులేసు, బిందె ఆంజనేయులు, కనకరాజు, నుగు శీను, ఏం పాండు, పుల్లయ్య, వెంకటేశు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శీలం ఆదినారాయణ, పలువురు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

ఈనెల 9వ తేదీన చేపట్టిన అఖిలభారత సమ్మెలో భాగంగా ఎల్ఐసి ఏజెంట్లు కూడా సమ్మె చేస్తున్నట్లు సమ్మె నోటీసులు కనిగిరి శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ జి వి సాయి కుమార్‌కు సోమవారం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసిలో ప్రవేశపెట్టిన సంస్కరణలకు వ్యతిరేకంగా, మరియు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిన దానికి వ్యతిరేకంగా, ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు ఎల్ఐసి ఏఓఐ యూనియన్ (సిఐటియు)జోనల్ కమిటీ సభ్యులు సీఎం కొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పి.మహేష్, కె.అనూక్, కైపు వెంకటేశ్వర రెడ్డి, వై.బ్రహ్మయ్య, బషీర్, రాజశేఖర్ రెడ్డి, ఎస్ తిరుపతిరెడ్డి, యువి రమణ, మండే వెంకట కొండారెడ్డి, సైకం మాల్యాద్రి రెడ్డి పాల్గొన్నారు.

దొనకొండ: ఈనెల 9వ తేదీన జరగబోవు సార్వత్రిక సమ్మె నోటీసును వెలుగు వీవోఏ సిబ్బంది మండల సీఐటియు కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఏపీఎం వెంకటేశ్వర్లుకు సోమవారం అందజేశారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని, వీవోఏల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి వివోఏల ఉపాధిని కాపాడాలని, వేతనాలు పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, వీవోఏలు కుందుర్తి కరుణ, అనురాధ, విజయలక్ష్మీ, అయినవోలు అరుణ, చిరుగురి రఫిక, జయశ్రీ, గంగమ్మ, గార్లపాటి సౌజన్య, నారాయణమ్మ, రమాదేవి, తదితరులు ఏపీఎంకు సమ్మె నోటీసు అందజేశారు.

నోటీసు అందజేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లు

బేళ్లను వెనక్కి పంపించొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

పొగాకు కొనుగోలు చేయడం లేదన్నారు. ఆలస్యం అయ్యే కొద్దీ రంగు మారి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతు తెచ్చిన పొగాకు మొత్తం కొనుగోలు చేస్తామని చెబుతోందని, కానీ అలా జరగడం లేదని పేర్కొన్నారు. రైతు పొగాకు బేళ్లను వెనక్కి తీసుకెళ్లాలంటే దింపుడు కూలి, హమాలీలకు కూలి ఎక్కువైపోయి అదనపు భారం పడుతోందన్నారు. రైతు తీసుకొచ్చిన పొగాకు మొత్తం బేళ్లను కొనాలని డిమాండ్ చేశారు. రూ.12 వేల లెక్కన ప్రభుత్వం కొంటామని చెప్పి ధరలు బాగా తగ్గిస్తోందన్నారు. ఈ విధంగా అయితే రైతులు మొత్తం నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రోజుకి కనీసం వెయ్యి చెక్కులు కొనుగోలు కేంద్రంలో కొనాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి టి.రామారావు, హరిబాబు, సిపిఎం నాయకులు నాగళ్ళ వెంకట్రావు, కౌలు రైతులు ప్రసాద్, బంగారుబాబు, రాజేష్, రాజు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని ఆలకూరుపాడులో తండ్రిపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన దివి చందు వ్యసనాలకు బానిసై డబ్బుల కోసం ఇంట్లో తల్లిదండ్రులను వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో గత నెల 12వ తేదీన తన తల్లిదండ్రులు అయిన దివి వెంకటరావు, దివి లక్ష్మిలను డబ్బులు కోసం ఇబ్బంది పెట్టి వారిని కొట్టాడు. తనకు అడిగినప్పుడల్లా డబ్బులు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించాడు. అప్పటి నుంచి చందుకి భయపడి అతని తల్లిదండ్రులు వారి బంధువుల ఇంటివద్ద ఉంటున్నారు. ఈ క్రమంలో వారు పెన్షన్ కోసం ఆలకూరపాడు గ్రామానికి వచ్చారు. ఈ నెల 3వ తేదీన రాత్రి ఆలకూరుపాడులో ఇంటికి వచ్చి తండ్రి దివి వెంకటరావుతో గొడవపడి కర్రతో తలపై కొట్టగా తలకు తీవ్ర గాయమై దివి వెంకటరావు ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. వెంకటరావు భార్య దివి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దివి చందు మీద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. సోమవారం దివి చందుని అతని ఇంటి వద్ద టంగుటూరు యస్ఐ వి. నాగమల్లేశ్వరరావు అరెస్ట్ చేశారు. సింగరాయకొండ ఎఎఫ్‌సిఎమ్ కోర్టు మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

విచారణ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఎక్సైజ్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-టంగుటూరు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒంగోలు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎం.లీనా వారి సిబ్బందితో కలిసి టంగుటూరు మండలంలోని ఎం.నిడమానూరు, పొందూరులో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ లీనా మాట్లాడుతూ అక్కడ ఎవరూ కూడా బహిరంగంగా, అనధికారంగా మద్యం అమ్మకాలు జరపటం లేదన్నారు. అక్కడ మద్యం గొలుసు దుకాణాలు లేవని, ఎక్కడైనా అనధికార మద్యం నిల్వలు గానీ విక్రయాలు గానీ జరుగుతున్నట్లైతే సమాచారం ఇస్తే సదరు వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దళితులను విద్యకు దూరం చేయొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

స్కూళ్లను కూడా మూసివేస్తున్నారని ఆరోపించారు. కోట తిప్పల, మంగపల్లి, పాపిరెడ్డిపల్లి, రసీదుపురం, ముప్పలపాడు తదితర గ్రామాలలో 20 మంది పైగా పిల్లలు ఉన్న నిబంధనలకు విరుద్ధంగా స్కూళ్లు మూసేస్తున్నారని విమర్శించారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జీవో నెం.117 రద్దు చేసినప్పటికీ, ఇంతకు ముందు ప్రభుత్వం ప్రారంభించిన సంస్కరణలనే కొనసాగిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన జాతీయ విద్యా విధానం-2020ను గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం పోటీపడి అమలు చేస్తున్నాయన్నారు. పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ దళితులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగా నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చారన్నారు. దళితులకు చదువుల దూరం చేసే విషయంలో వైసిపి, టిడిపి కూటమి ప్రభుత్వాలు కేంద్ర బీజేపీ ప్రభుత్వం మెప్పును పొందే తాపత్రయంలో ఉన్నాయి తప్ప.. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పేందుకు సిద్ధం కావట్లేదని అన్నారు. దళితుల కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను సైతం తమ సొంత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటుందన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాలో మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాల్సింది పోయి ఉన్న పాఠశాలను మూసివేయడం సరైనది కాదన్నారు. ధర్నా అనంతరం నాయకులు ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని ఇన్‌ఛార్జి కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, నాయకులు అన్నవరపు శేషారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్ వినోద్, విజయ్, దేవ, ఆనంద్ పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ, దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.21/2024

బాపనపల్లి శ్రీనివాసులు ... వాది

Vs

బెల్లంకొండ దానమూర్తి .. ప్రతివాది

To

బెల్లంకొండ దానమూర్తి, తండ్రి : పోతురాజు, నివాసము : డోరు నెం.4-60, దిబ్బలరోడ్, సత్యనారాయణపురం, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నంబరు వాది దావా పరిహారం నిమిత్తం మీపై కోర్టులో దావా దాఖలు చేసి మీకు దావా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసు నిమిత్తం పై కోర్టువారు పై దావాను తేది: **31-07-2025** న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు తేది: **31-07-2025న ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరుగాని, మీ తరపున లాయర్‌గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేనిచో పై దావాను మీ పరోక్షం నందు శ్రీకోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 31-07-2025

ఇట్లు: **యం.రవీంద్ర బాబు,** అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.

దరిశి

తేది:05.07.2025 సెల్ నెం.: 7396578645

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:106/2024

Between :-

కేళం పద్మావతి ....వాది

మరియు

మంగ నెల్లూరి శ్రీమతి వగైరాలు .... ప్రతి వాదులు

To

D2) మంగ నెల్లూరి సునీల్‌కుమార్

S/o లేటు సుబ్రమణ్యం

D3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,

S/o లేటు సుబ్రమణ్యం

ఇరువురి నివాసం స్వర్ణ గ్రామము, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా

పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.15-07-2025న ఉ10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ :- 15-07-2025

ఇట్లు

రావి సత్యనారాయణ

రావి శ్రీనివాసరావు

CH శ్రీరమణి

న్యాయవాదులు, పర్చూరు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE, PRAKASAM DISTRICT

ARC NO: 45 /2024

Shriram Chits Private Limited, Ongole-1 - DISPUTANT

VERSUS

1. Goli Anil Kumar & Others - OPPONENTS

Opp-2. **Nandam Subbarao,** S/o. **Nageswara Rao,** Head Constable-1802, Dist Police Office, Kurnool Road, Ongole-523002.

Opp-4.**Thirumalasetty Srinivasarao,** S/o **Chatraiah,** Police Constable, ID No. 1584, Dist Police Office, Kurnool Road, Ongole.

Opp-5.**Goli Srinivasarao,** S/o **Edukondalu,** Head Constable-1021, Dist Police Office, Kurnool Road, Ongole-523002.

Opp-6. **Irla Raveandra,** S/o **Thirupataiah,** Police Constable-2800, Dist Police Office, Kurnool Road, Ongole-523002.

Opp-7.**Gunda Venu Gopala Rao,** S/o **Venkateswara Rao,** School Asst, Govt High School, Darsi-523247.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.5,00,431/-(Rupees Five lakh Four hundred and thirty one only)** against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **29 th Day of July 2025** at O/o Dist-Registrar, Ongole, 10:30 A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

THE DEPUTY REGISTRAR OF CHITS ONGOLE, PRAKASAM DIST.

తహశీల్దారు సుశీలకు వినతి పత్రం అందజేస్తున్న గిరిజనులు

గిరిజనులకు ఇండ్ల స్థలాలు చూపాలి

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని చావలి గ్రామ గిరిజనులకు ఇండ్ల స్థలాలు చూపాలని కోరుతూ తహశీల్దారు సుశీలకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సోమవారం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి అగస్టీన్ మాట్లాడుతూ గ్రామంలో 2019లో 59 మంది గిరిజనులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చారని, అప్పటి నుండి ఇంత వరకు స్థలాలు చూపలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఏరోజు కారోజు కూలీ చేసుకుని జీవించే పేద గిరిజనులకు ప్రభుత్వం వెంటనే స్థలాలు చూపి%శీ%చి పక్కా ఇళ్ళు నిర్మించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో గిరిజనులు మానికల ప్రభుదాస్, ఘంటా శ్రీనివాసరావు, గంగాధరరావు, చిన్న అంకమ్మరావు, టి వీర్లంకయ్య, తుమ్మా గౌతమి పాల్గొన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వం నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ కృషి

ప్రజాశక్తి - కర్లపాలెం

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుటిఎఫ్ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉంటూ సమాజంలో సామాజిక స్పృహ కల్పిస్తూ విద్య అందిస్తున్న ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రతినిధులు వైవి నారాయణ, బివి శ్రీనివాస్, జి శ్రీనివాసరావు, ఈ పోలీసురావు, పి బాబుజిరెడ్డి, ఎం గణపతిరెడ్డి, కె విమలమ్మ, బి రాజేష్, భాష పాల్గొన్నారు.

స్కాన్ సెంటర్ తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఓ విజయమ్మ

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

స్కాన్ సెంటర్ల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ హెచ్చరించారు. పట్టణంలోని స్కాన్ సెంటర్లను ఆమె సోమవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో స్కాన్ సెంటర్ల నిర్వాహకులు పిసిపిఎన్‌డిటి రికార్డులను పరిశీలించారు. పిసిపిఎన్‌డిటి చట్ట పరిధిలో నిర్వహించాల్సిన నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్, కాల పరిమితికి సంబంధించిన రికార్డులు, ఫామ్ ఎఫ్ నిర్వహణను పరిశీలించారు. పిసిపిఎన్‌డిటి హెచ్చరిక బోర్డులకు సంబంధించి ప్రదేశాల్లో ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎవరైనా పిసిపిఎన్డిటి అమల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె వెంట డాక్టర్ మనోజ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ బి మరియమ్మ పాల్గొన్నారు.

సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలి..

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - నిజాంపట్నం

రోడ్డు రవాణా రంగంలో కీలకమైన ఆటో డ్రైవర్స్ అందరూ జూలై 9న జరిగే సమ్మెలో పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. కార్మికుల సమ్మె సన్నాహకాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో కార్మికులు పుండు మీద కారంలాగా 10ఏళ్ల డీజిల్, 15ఏళ్ల పెట్రోల్ వాహనాలను స్క్రాప్ చేసి కొత్త వాహనాలు కొనాల్సిందేనన్న షరతును కేంద్ర ప్రభుత్వం విధించిందని చెప్పారు. మండలంలో జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్, సిఐటియు నాయకులు కొప్పుల గోపి, సిఐటియు మండలం కన్వీనర్ చెన్ను ప్రహ్లాదుడు, మోగధరమ్మ తల్లి ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పి సురేష్, ట్రక్కు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వేమూరు : కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ అమలు చేయవద్దని కోరుతూ జూలై 9న చేపట్టిన జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ కోరారు. చుండూరులో ఆటో, పంచాయతీ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉమ్మడిగా తిప్పి కొడదామని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుచేయాలని, జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లకోసారి కనీస వేతన సవరణ చేయాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సమ్మెలో ప్రజలు అందరూ పాల్గొనాలని కోరారు. ఆటో యూనియన్, పంచాయతీ కార్మికులు నాగేశ్వరరావు, అబ్దుల్లా, శ్రీను పాల్గొన్నారు.

సమ్మె కరపత్రాలు అందజేస్తున్న టి కృష్ణమోహన్

అమృతలూరు : మండలంలోని మోపర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు బి అగస్టీన్ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను రద్దు చేసేందుకు పూనుకున్నాయని, ఈ విధానాలను కార్మికులంతా ఐక్యతతో పోరాడి తిప్పకొట్టాలని, కార్మిక హక్కులు సాధించుకోవాలని అన్నారు. అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు బి ఆగస్టీన్

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - బాపట్ల

ఈనెల 9న జాతీయ సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. చీలు రోడ్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం, రథం బజార్, రైల్వే స్టేషన్ మీదుగా పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండు వద్ద ర్యాలీని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, టైం స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే పద్ధతుల్లో కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని అన్నారు. దీని ప్రకారం 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పనివిధానం, కార్మిక చట్టాలు అమలు చేయకుండా యజమానులకు అనుగుణంగా చట్టాల్లో

బాపట్ల పట్టణంలో కార్మిక సంఘాల బైక్ ర్యాలీ

మార్పు చేశారని అన్నారు. రెగ్యులర్ పోస్టుల స్థానంలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను నియమిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు సింగరకొండ, సిఐటియు నాయకులు కె శరత్, కుమార్, రవి కిరణ్, బాబు, ఓ లక్ష్మణ్, రత్నం పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల మానవహారం

అత్యవసర సేవలు నిలిపివేస్తాం

ప్రజాశక్తి - బాపట్ల

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జిబిసి రహదారిపై తవ్వకాలువ వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బి తిరుమలరెడ్డి మాట్లాడారు. గతేడాది 17రోజుల సమ్మె ఒప్పందాలను అమలు చేసి వేతనాలు పెంచాలని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈనెల 12 నుండి మంచినీళ్లు, విద్యుత్తు వంటి విధులు నిర్వహిస్తున్న కార్మికులు నిరవధిక సమ్మెలోకి దిగి ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు అమలు చేసి, జిఒ నెంబర్ 36 ప్రకారం రూ.24,500 వేతనం అమలు చేయాలని అన్నారు. కార్మికుల పిల్లలకు తల్లికి వందనం, అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఓ లక్ష్మణ, సిఐటియు నాయకులు కె శరత్, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రత్నం, నాని, చక్రవర్తి, పట్టణ అధ్యక్షులు మురళీకృష్ణ, హరిబాబు, ప్రమీల, అశోక్, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

సుపరిపాలనతో నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా తమ వంతు కృషి చేస్తానని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా పట్టణంలో 29, 28, 26 వార్డుల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగు దేశం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరించడం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అన్నారు. దాని నుంచి బయట పడేందుకు సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల పల శ్రీనివాసరావు, మందపాటి ఆంద్రెయ, చాపా సోమయ్య, బూర్లె రామ సుబ్బారావు, పులి శ్రీనివాస రావు, కొట్రా జానకిరామయ్య, చాపా ప్రశాంత్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని అముదాలపల్లి పంచాయతీ పరిధిలోని చింతరేవు, బెల్లంకొండవారిపాలెం గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో అముదాలపల్లి టిడిపి నాయకులు పందరబోయిన శ్రీనివాసరావు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, సర్పంచ్ నర్రా కృష్ణ, మరక నాగరాజు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి కార్యకర్తలు

విత్తన దుకాణాలు తనిఖీ చేస్తున్న చెరుకుపల్లి ఎఒ ఫరూఖ్

డీలర్ల వద్దనే విత్తనాలు కొనండి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని వ్యవసాయ శాఖ అధికారి ఎండి ఫరూక్ రైతులకు సూచించారు. విత్తన దుకాణాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. మొలక శాతం పరీక్షించుకోవాలని చెప్పారు. విత్తన కంపెనీల అధీకృత సర్టిఫికెట్ నమోదైన విత్తనాల రకాలను మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాల డీలర్లు రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు బిల్లులు అందజేయాలని ఆదేశించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-పొదిలి

ఈ నెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని స్తానిక చిన్న బస్టాండ్ వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ పెద్ద బస్టాండ్, పెద్ద మసీదు, పోలీస్‌స్టేషన్, ఆర్‌టిసి బస్టాండ్, కాలేజీ రోడ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఆఫీస్, వెటర్నరీ హాస్పటల్, ఎంపిడిఒ ఆఫీస్, కర్నూల్ రోడ్ మీదుగా విశ్వనాథపురం సెంటరుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి అమలు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేత చట్టాన్ని మార్పు చేయాలన్నారు.కార్మిక వ్యతిరేక కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టాన్ని, సమ్మె చేసే హక్కును, హరించే చర్యలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లందరినీ రెగ్యులర్ చేయాలని, కార్మికులుగా గుర్తించి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వారికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి. కోటేశ్వరావు, నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, కెవి.నరసింహం, జి.నాగేశ్వరరావు, యోహాన్, రామయ్య పాల్గొన్నారు.

పొదిలిలో బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

సమ్మె నోటీసు అందజేత

సార్వత్రిక సమ్మె జయప్రదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ అన్నారు. ఈ నెల 9 దేశవ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అందరూ పాల్గొంటున్నామని తెలియజేస్తూ సిడిపిఒ సుధా మారుతికి, పొదిలి–2 ఎంఇఒ నాగలక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభారాణి, నాయకురాలు ప్రజావతి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం అధ్యక్షులు వినోద్, నాయకుడు యల్లారెడ్డి పాల్గొన్నారు.

టంగుటూరులో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మద్దిపాడు : ఈనెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామాల్లో ఆటో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెలలో పాల్గొని సమ్మెను జయప్రదం కోరారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీను, ఎస్‌కె.హుస్సేన్, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : ఈనెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్తసార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు టంగుటూరు రాము కోరారు. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ టంగుటూరులోని పురం సెంటర్ వద్ద నుంచి లారీ యూనియన్ ఆఫీస్ వద్ద ఉన్న ఏరువాక వరకూ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి.మోజెస్, ఎఐటియు నాయకుడు టి. ప్రభాకర్, హేతువా సంఘం నాయకుడు కాలుష్య బేగ్, ఐఎఫ్‌టియు నాయకుడు టి. వెంకట్రావు, కౌలు రైతు సంఘం నాయకులు ఎస్‌కె.మీరాజ్, రావూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో మాట్లాడుతున్న ఉబ్బా ఆదిలక్ష్మి

పశుగ్రాస వారోత్సవాలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండల పరిధిలోని కొత్తపట్నం, రంగాయపాలెం గ్రామాలలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ప్రశాంతి అధ్యక్షన పాడి రైతులతో సదస్సు నిర్వహించారు. సదస్సులో పశువర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బి.రవి మాట్లాడుతూ పశుగ్రాస ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. పాడి రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో ఏకవార్షిక, బహువార్షిక పశుగ్రాసాలను సాగు చేసుకోవాలన్నారు. ఈ గ్రాసాన్ని పశువులకు మేతగా అందించినట్లయితే పశు వుల ఉత్పత్తి, ఉత్పాదకత శక్తి మరియు పునరుత్పత్తి శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా రైతులకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందన్నారు. ప్రకతి వ్యవసాయ సిబ్బంది రెడ్డప్ప నరసింహులు మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయం ప్రయోజనాల పంట నవధాన్యాలు సాగు చేయడం ద్వారా రైతులకు భూసారంతో పాటు పశుగ్రాసానికి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఒంగోలు డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ ఎన్. జగత్ శ్రీనివాస్ మాట్లాడుతూ పశుగ్రాసాల వర్గీకరణ గురించి వివరించారు త్రోవగుంట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి. బసవ శంకర్రావు మాట్లాడుతూ 75 శాతం రాయితీపై ఏక వార్షిక పశుగ్రాస విత్తనాలు, 50 శాతం రాయితీపై సమీకృత దాణా, 40 శాతం రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాలు సరఫరా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, కొత్తపట్నం, అల్లూరు, ఈతముక్కల పశు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేస్తూ బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.సుసన్నకుమార్ ఆధ్వరంలో బదిలీపై వెళ్లిన తెలుగు ఉపాధ్యాయురాలు కె.విశాల, గణిత ఉపాధ్యాయురాలు ఎస్.విజయను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కమిటీ ఛైర్మన్ రాఘవేంద్ర శర్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని బూర్యపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ ఎమ్మెల్యే బిఎన్‌జవిజయకుమార్ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది పాలనలో తాను చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరి ంచారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తొలుత గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, మండవ జయంత్ బాబు, బుర్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడపాటి రామకష్ణ, సీనియర్ నాయకులు సుబ్బారావు, సర్పంచి శేషయ్య– అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు మండల పరిధిలోని డిడి కాలనీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు, సింగిరి శ్రీను, గ్రామకన్వీనర్ పురిణి శివారెడ్డి, ఐటిడిపి మండల ప్రధాన కార్యదర్శి పురిణి నాంచార్లు,న

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఐటిడిపి గ్రామ అధ్యక్షుడు అనీల్, గ్రామ బూత్ ఇన్‌ఛార్జి పురిణి నాంచార్లు, కో కన్వీనర్లు రామలింగం, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక బిలాల్‌నగర్‌లో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలన కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ముప్పూరు చలమయ్య, నాయకులు కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి కోటేశ్వరరావు, ఎ.శేషయ్య, గొల్లపూడి సుబ్బారావు, ధనేకుల నాగయ్య, ఎస్‌కె. జానీ, తోపూరి శ్రీనివాసరావు, ఎస్‌కె.జాకీర్, గుడిపూడి అనీల్, తోగాటి శ్రీను, నర్రానాగరాజు, ఎస్‌కె.బాజీ, జానీ తదితరులు పాల్గొన్నారు.

కంది రవిశంకర్ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని చదలవాడ గ్రామంలో సాయి విష్ణువిల్లాస్‌లో నిర్మించిన సాయిబాబా దేవస్దానంలో సాయి పాద సేవలు అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తొలుత మహరాష్ట్ర లోని సాయిబాబా దేవస్థానం నుంచి తీసుకొచ్చిన సాయిబాబా పాదకులను పల్లకీలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గ్రూపు అధినేత కంది రవిశంకర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి పల్లకిని మోశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పొన్నూరి శ్రీనివాసరావు, ఒంగోలు సంతపేట సాయిబాబా దేవస్థానం అధ్యక్షుడు

భవ్యశ్రీని అభినందిస్తున్న కరస్పాండెంట్ ఏసుపాదం

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం కందులూరు గ్రామంలోని నిర్మల్ విద్యానికేతన్ విద్యార్థి నిపుచ్చకాయల భవ్యశ్రీ ఒంగోలు నవోదయ స్కూల్‌లో 9వ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఇండ్ల యేసుపాదం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయులు తదితరులు భవ్యశ్రీ ని అభినందించారు.

రమణయ్యకు మంత్రి నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామంలో టిడిపి నాయకుడు తాడికొండ రమణయ్య దిశదిన కర్మ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పాల్గొని రమణయ్య చిత్ర పటటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులర్పించిన వారిలో దామచర్ల పూర్ణచంద్రరావు, టిడిపి జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, కామేపల్లి మాజీ సర్పంచి ఏలూరి రాంబాబు ఉన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : కీర్తిశేషులు, మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ మేరుగ నాగార్జున, వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరు రవిబాబు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎకెయు అడ్మిన్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటి

ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయ కళాశాల అభివద్ధి మండలి (సిడిసి) డీన్‌గా డాక్టర్ కెవిఎన్. రాజు, ఎకెయు పరీక్షల నియంత్రణ అధికారి (సిఇ)గా ప్రొఫెసర్ జి. సోమశేఖర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజ మాన్యాలు, యూనివర్సిటీ ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో సకాలంలో కళాశాలల గుర్తింపు, పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడి, మార్కుల జాబితాలు అందించేందుదకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కెవిఎన్. రాజు, జి.సోమ శేఖరలకు యూనివర్సిటీ అధ్యాపకులు, అభినందనలు తెలిపారు.

ఎకెయు కళాశాల ప్రిన్సిపల్‌గా నిర్మలామణి

ఎకెయు కళాశాల ప్రిన్సిపల్ గా ప్రొఫెసర్ నిర్మలామణి సోమవారం భాద్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేసిన ఆమె ఉద్యోగోన్నతిపై ప్రన్సిపల్‌గా భాద్యతలు స్వీకరించారు.నూతన ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మలామణికి యూనివర్సిటీ ఒఎస్‌డి, ఎకెయు కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు, ఎకెయు పరీక్షల నియంత్రణ అధికారి (సిఇ), వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, యూనివర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది అభినంధనలు తెలిపారు.

10న ఘనంగా మెగా టీచర్స్, పేరెంట్స్ మీటింగ్

- పండుగ వాతావరణంలో నిర్వహించాలి
- విద్యార్థులు, తల్లిదండ్రులకు పోటీలు
- అధికారులకు ఆర్ గోపాలకృష్ణ ఆదేశం

వర్చువల్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఈ నెల 10న మెగా టీచర్ పేరెంట్ మీటింగ్‌ను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ, జూనియర్ కళాశాల్లో పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి ఆయన నియోజ కవర్గ, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపి డిఒలు, ఎంఇఒలతో వర్చువల్‌గా సోమవారం సమావేశ మై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందించడానికి, విద్యార్థుల అభివృద్ధిని నిర్ధారించడానికి, పాఠశాల విద్య, సమాజ భాగస్వామ్యంతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహిస్తుం దని అన్నారు. అందులో భాగంగా జిల్లాలో 2,955 ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, 188 జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను, పూర్వ విద్యార్థులు, అక్కడే చదివి ఉన్నత స్థానాల్లో నిలిచిన గొప్ప వ్యక్తులను ఆహ్వానించి సన్మానించాలని సూచించారు. విద్యార్థులంద రూ యూనిఫామ్‌తో వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫోటో సెషన్ నిర్వహించాలని చెప్పారు. అమ్మ ప్రాముఖ్యత తెలియజేసేలా 'తల్లికి వందనం' నిర్వహించాలని అన్నారు. విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు జరిపి ఆరోగ్య స్థితిపై 10న అందించే హెూలిస్టిక్ కార్డ్స్‌లో రిమార్క్స్ కాలంలో నమోదు చేయాలని అన్నారు. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీసే పోటీలు నిర్వహించాలని, తల్లి దండ్రులకు రంగోలీ, టగ్ ఆఫ్ వార్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని అన్నారు. మానసిక ఆరోగ్యం, సైబర్ క్రైమ్‌పై అవగాహన, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించాలని అన్నారు. 'మెగా పేరెంట్స్ మీట్' కార్యక్రమం ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మీటింగ్ వివరాలు 'లీప్ యాప్'లో నమోదు చేయాలని అన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, ప్రజాప్రతినిధు లతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేయాలని అన్నారు. మధ్యాహ్నం భోజనంపై తల్లిదండ్రుల నుండి అభిప్రాయాన్ని తీసుకోవాలని, మెనూ కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 'ఏక్ పేడ్ మాకే నామ్ పర్' అంటే తల్లి పేరుతో ఒక మొక్కను అందించి నాటడం జరుగుతుందని అన్నారు. సామాజిక అటవీ విభాగం, విద్యా శాఖ సమన్వయంతో అన్ని పాఠశాలలకు మొక్కలు సరఫరా చేస్తామని అన్నారు. తల్లికి వందనం సంబంధించిన సమస్యలను పరిష్కరించి ఖాతాలో డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో డిఇఒ ఎ కిరణ్ కుమార్, ఆర్‌ఐఒ సైమన్ విక్టర్, సాంఘిక సంక్షేమ డిడి లక్ష్మా నాయక్, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి దామోదర్

ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దని పోలీస్ అధికారులకు ఎస్‌పి ఎఆర్ దామోదర్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల అర్జీలను ఎస్‌పి, పోలీస్ అధికారులు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖా ముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోపు విచారించి పరిష్కరిస్తామని భరోసా కల్పిం చారు. ఒంగోలు సమతా నగర్‌కు చెందిన వ్యక్తి కొత్తగా ఒక వెంచర్ ప్రారంభిస్తున్నామని 3కార్లు తీసుకొని గతేడు నెలలుగా బాడుగ, కార్లు ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని ఒకరు ఫిర్యాదు చేశారు. ఒంగోలులోని తన ఇంట్లో ఒక ఆమె, కుటుంబ సభ్యులు చాలా కాలంగా అద్దెకు ఉంటూ అద్దె డబ్బులు చెల్లించకపోగా ఇల్లు ఖాళీ చేయమని చెప్పితే ఖాళీ చేయకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామానికి చెందిన ఒక మహిళ ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమం లో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్‌సి, ఎస్‌టి సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఐటి కోర్ సిఐ వి సూర్య నారాయణ, ట్రాఫిక్ సిఐ వై పాండు రంగారావు, ఎస్సై జనార్ధన్ రావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అనిల్ కుమార్

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ అనిల్ కుమార్ సూచించారు. మాదక ద్రవ్యాల వలన సమాజంలో జరుగుతున్న దుష్ప్రభావాల గురించి సోమవారం అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని అన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. తల్లితండ్రు లు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి నడవడిక గుర్తించాలని అన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే పోలీ సులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఈగల్ టీం ఇంచార్జ్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని 11 కెవి బూదవాడ ఫీడర్లో మంగళవారం ఉదయం 9నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ గోరంట్ల అనిల్ కుమార్ సోమవారం తెలిపారు. ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఫీడర్ పరిధిలోని బూదవాడ, కళ్ళంవారిపాలెం, చిన్న మల్లవరం ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

11న మండల సమావేశం

ప్రజాశక్తి - పర్చూరు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11న శు క్రవారం ఉదయం మండల పరిషత్ సమావేశం హాలులో ఎంపీపీ మేక ఆనంద్ కుమారి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ శనివారం తెలిపారు. వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

'అక్షర ఆంధ్ర' విజయవంతానికి కృషి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జేసి గోపాలకృష్ణ

నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా మార్చే 'అక్షర ఆంధ్ర ' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందు కు అధికారులు సమన్వయంతో పనిచే యాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కూడిన సమన్వయ కమిటీ సమావేశం సోమవారం ప్రకా శం భవనములో నిర్వహించారు. వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఉల్లాస్' పథకంలో భాగంగా 2025 – 26లో 'అక్షర ఆంధ్ర' ప్రత్యేక సాక్షరత కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించి నట్లు వయోజన విద్యా డిడి జగన్మో హన్‌రావు వివరించారు. 2029 నాటికి 15 – 59 ఏళ్ల వయసు న్న వారందరూ చదవ టం, రాయటం నేర్చు కునేలా చేయటమే ఉద్దేశమ న్నారు. ఈ విద్యా సంవత్స రంలో జిల్లాలో 1,29,497 మందిని అక్షరాస్యులుగా చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే వీరిని గుర్తించి వాలంటీర్ టీచర్లకు అనుసంధానం చేసి అక్షరాస్యు లుగా తీర్చి దిద్దాలనేది లక్ష్యమని వివరిం చారు. ప్రతి రోజు సాయం త్రం 5నుంచి 7గంటల మధ్య అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లు, పాఠశాల భవనాల్లో వీరికి బోధించేలా ప్రణాళిక రూపొందిం చామని అన్నారు. ఆయన స్పందిస్తూ మండల స్థాయిలో జరిగే శిక్షణకు పంచా యతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇతర సచివాల య సిబ్బంది, గుర్తించ బడిన వాలంటీర్ టీచర్లు హాజర య్యేలా చూడాలని ఆదేశించారు. ఆగస్టు 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బోధన ప్రారంభమయ్యేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించటంతో ఇందుకు సంబంధించిన వాలంటీర్ టీచర్ల గుర్తింపు, శిక్షణ ప్రణాళిక మేరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో జడ్పీ సిఈఒ బి చిరంజీవి, డిఈఒ ఎ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

సూర్య ఘర్‌పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - పర్చూరు

గ్రామాల్లో ప్రజలకు పిఎం సూర్యఘర్ పథకం గురించి వెలుగు సిబ్బంది అవగాహన కల్పించాలని ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. మండల సమైఖ్య కార్యాలయంలో విఒఎలు, సిసిలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘం పరిధిలో 10 యూనిట్స్ లబ్ధిదారులను గుర్తించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. పిఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి రూ.78వేల సబ్సిడీ వస్తుందని అవగాహన కల్పించాలని తెలిపారు. ఉన్నతి ఎపిఎం ఫణి బాబు మాట్లాడుతూ నూరు శాతం రికవరీ ఉండాలని చెప్పారు. ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి, ఉన్నతి ద్వారా జీవనోపాదులు ఎక్కువగా గ్రౌండింగ్ జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎఫ్‌బిఒ ఎపిఎం శ్రీనివాసరెడ్డి, ఎటిఎం కె రామకృష్ణ, స్త్రీనిధి మేనేజర్ జె కామేశ్వరి, సిసిలు శ్రీనివాసమూర్తి, ప్రమీల, నరసింహారావు, విజయకుమార్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే ఎన్నికల్లో మెజారిటీ

- తూనుగుంట్ల వ్యాఖ్యలను ఖండించిన ఆనందబాబు
- తూనుగుంట్ల వ్యాఖ్యలపై విసుగు చెందిన కార్యకర్తలు
- టిడిపి మండల సమావేశంలో ఆసక్తికర పరిణామాలు

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

'పార్టీ ఏ ఒక్కరికి చెందినది కాదు. కార్యకర్తల అందరి సమూహం. పార్టీని ఒక వ్యక్తికి చెందినదిగా ఆపాదించు కోవడం సరైనది కాదు. గడిచిన ఎన్నికల్లో భట్టిప్రోలు గ్రామం నుండి 3వేలకుపైగా ఓట్ల మెజార్టీ తన కృషితో తీసుకువచ్చానని తూనుగుంట్ల సాయిబాబా పదేపదే చెప్పటం సరైనది కాదు. అందరూ సమిష్టిగా కృషి చేస్తే నే ఎన్నికల్లో ఇంత మెజార్టీ లభించిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వాస్తవంగా భట్టిప్రోలులో 3వేలు కాదు 5వేలు మెజార్టీ రావాల్సి ఉంది. ఎందుకు అది సాధ్యపడలేదు. సమీక్షించుకోవాల్సి ఉంది. పార్టీకి తన వంతు కృషి చేశాను అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అంతే తప్ప మొత్తం తన వలనే జరిగిందని చెప్పుకో వడం సరైనది కాదు. వైసీపీ పట్ల ఉన్న వ్యతిరేకతతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అభ్యర్థికి మెజారిటీ లభించింది. అదే రీతిలో నాకు కూడా మెజార్టీ వచ్చిందన్న విష యాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి.' అంటూ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి కార్యకర్త సమిష్టి కృషి చేయడం వల్లనే పార్టీ అధికారంలోకి తీసుకు రాగలిగామన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండ పంలో టిడిపి కార్యకర్తల మండల స్థాయి విస్తృత సమా వేశం సోమవారం నిర్వహించారు. మండలంలో తన కృషి వల్లనే 3వేల ఓట్ల మెజారిటీ వచ్చిందని తూను గుంట్ల సాయిబాబా చెప్పడంతో ఎంఎల్ఎ ఆనందబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. సాయిబాబా తీరుతో ఇప్పటి వరకు మండలంలో ఒక వర్గం టిడిపి కార్యకర్తలు అసహనానికి గురై ఉన్నారు. వీరందరికీ శాసన సభ్యులు ఆనందబాబు చేసిన వ్యాఖ్యలు ఊరట ఇచ్చినట్లు ఉంద ని కార్యకర్తలు చర్చించుకోవడం ఆసక్తిని కలిగించింది.

ప్రభుత్వ కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం స్థానిక రైలుపేటలో సోమ వారం నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లు నమోదు చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తా నని చెప్పారు. ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, వై కరుణ శ్రీనివాసరావు, బట్టు మల్లికార్జునరావు, వాకా శేషు బాబు, రాయల ప్రసాదరావు, మాచర్ల నాగరాజు, ఎడ్ల జయశీలరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల అభిప్రా యాలు తెలుసుకుని, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొం టున్న సమస్యలను స్థానికులు నాయకుల దృష్టికి తీసుకువ చ్చారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

నిబంధనల ప్రకారమే పొగాకు కొనుగోలు

- పొగాకు గ్రేడ్ల విషయంలో బయ్యర్‌దే తుది నిర్ణయం
- సమావేశంలో మార్క్‌ఫెడ్ ప్రాజెక్టు మేనేజర్ రమేష్

ప్రజాశక్తి - పంగులూరు

నల్లబర్లి పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారమే పొగాకు కొనుగోలు చేస్తున్నామని, రైతులకు ఎక్కడ అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా కొనుగోలు జరుగుతుందని, రైతులు సంతోషంగా ఉన్నారని మార్క్‌ఫెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి రమేష్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొగాకు కొనుగోలు ధరలు రైతులకు సంతృప్తి గానే ఉన్నాయని అన్నారు. పంగులూరు కొనుగోలు కేంద్రంలో రోజుకు 500 క్వింటాళ్లు కొనుగోలు చేసే అవకాశం ఉందని, అయితే గోడౌన్ సౌకర్యం సక్రమంగా లేకపోవడం వలన అంత కొనలేక పోతున్నామని అన్నారు. సోమవారం నుండి కొత్త గోడౌన్‌లోకి పొగాకు బేళ్లు చేర్చుతున్నారని, కొంత వరకు ఇబ్బంది లేకుండా ఉందని అన్నారు. ఇప్పటివరకు ఇక్కడ వెయ్యి చెక్కులు కొన్నామని, రానున్న రోజుల్లో కొనుగోళ్లు ఇంకా పెంచుతామని చెప్పారు. రైతులు తమ పొగాకు చెక్కులను కొనుగోలు కేంద్రానికి తెచ్చే ముందే గ్రేడ్ చేయించుకుంటే మంచి రేట్లు వస్తాయని చెప్పారు. ఈ విషయం రైతులకు కూడా చెబుతున్నామని అన్నారు. గ్రేడ్ చేయకుండా తెచ్చిన చెక్కులను మాత్రమే వెనక్కి పంపుతున్నామని చెప్పారు. రైతులకు వారం రోజులు ముందే షెడ్యూల్ ఇస్తున్నామని అన్నారు. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదని అన్నారు. రైతులు అపోహలకు పోయి అధికారులను నిందించడం సరైన పద్ధతి కాదని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కె కరుణశ్రీ అన్నారు. మండెల దగ్గర ఫోటోలు దిగి రిజిస్ట్ చేయించుకున్న రైతుల పేర్లు మాత్రమే ముందు వస్తున్నాయని అన్నారు. అద్దంకి, మార్టూరు, తమ్మవరం, చిన్నగంజాంలో కూడా బర్లి పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు పరిశీలించామని, రెండు, మూడు రోజుల్లో అక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని అన్నారు. పొగాకు గ్రేడ్లను నిర్ణయించడంలో బయ్యర్ దే తుది నిర్ణయమని చెప్పారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ టి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి, బయ్యర్ మారేళ్ళ శ్రీధర్, అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ కె సూర్యప్రకాష్‌రెడ్డి, మార్కెట్ అసిస్టెంట్ మార్కెటింగ్ కె రమేష్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ అధికారులు

రైతులెవరు ఆనందంగా లేరు

రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

నల్లబర్లి పొగాకు అమ్ముకుంటున్న రైతులెవరు ఆనందంగా లేరని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ అధికారులతో ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి రూ.లక్షల పెట్టుబడి పెట్టి పండించి, ఇక్కడికి తీసుకొస్తే అధికారులు నిబంధనల పేరుతో మంచి పొగాకును కూడా వెనక్కి పంపిస్తున్నారని అన్నారు. వెనక్కి తీసుకెళ్లిన పొగాకును ఏం చేయాలో అర్థం కాక రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. నిబంధనల పేరుతో రూ.12వేల రేటు వేయాల్సిన మొదటి గ్రేడ్ చెక్కులకు రూ.9వేల రేటు వేస్తున్నారని, రూ.9వేల రేటు వేయాల్సిన 2వ గ్రేడుకు రూ.6వేలు వేస్తున్నారని, రూ.6వేలు వేయాల్సిన 3వ గ్రేడును వెనక్కి పంపిస్తున్నారని చెప్పారు. గ్రేడ్ మారితే రైతు రూ.3వేలు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. సగంపైగా పొగాకు వెనక్కి తిరిగి పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కొనసాగితే రైతు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. రైతుల ఇబ్బందులను తీర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించిందే గాని, వ్యాపారం చేయాలని కాదని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు రైతుల క్షేమాన్ని ఆలోచించి కొనుగోలు చేయాలని కోరారు.

టిడిపి నూతన కమిటీతో ఆనందబాబు

నూతన కార్యవర్గం నియామకం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

తెలుగుదేశం మండల నూతన కార్యవర్గ సభ్యులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సోమవారం ప్రకటించారు. టిడిపి మండల అధ్యక్షులు వాకా శేషుబాబు, ఉపాధ్యక్షులు నూతక్కి దినకర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా గొట్టిముక్కల లెనిన్ నియమితులు అయ్యారు. కార్య నిర్వాహక కార్యదర్శులు వరికూటి రామ మనోహర హరిప్రసాద్, వేములపల్లి సుధారాణి, పప్పుల గంగాధర్, కార్యదర్శులు యలవర్తి జార్జ్, యర్రంశెట్టి పార్థసారథి, షేక్ సైద్ మహమ్మద్ ఖాద్రి, కోశాధికారి తటవర్తి సోమశేఖర్, క్లస్టర్ కమిటీ కన్వీనర్లు మోటోరు పుణ్య శ్రీనివాసరావు, వామనపల్లి వెంకట కోటేశ్వరరావు, తెలుగు యువత మండల అధ్యక్షులు కోతలంక రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నందిపాముల జైపాల్, జొన్నల వెంకటేశ్వరరావు ఐటిడిపి అధ్యక్షులు గోవర్ధనగిరి నవీన్ నియమితులైనట్లు ప్రకటించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం వినతి పత్రాలు అందజేశారు. ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి వినతుల పరిష్కారానికై సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించారు.

యద్దనపూడి : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేలో ఒకరు వినతి పత్రం అందజేసినట్లు తహశీల్దారు రవికుమార్ తెలిపారు. పూనూరుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ప్రతాప్ కుమార్ తన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కావాలని కోరుతూ అర్జీ ఇచ్చినట్లు తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, సురేష్, గంగాధర్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పాతమాగులూరు ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరించారు. సర్పంచి జిర్రా విజయ్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో పనూరి రమేష్ మాదిగ, శేఖర్ బాబు, హెచ్‌ఎం గద్దల రవిరాజు పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

మార్క్‌ఫెడ్ ద్వారా స్థానిక ఎఎంసిలో ఏర్పాటు చేసిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న సోమవారం పరిశీలించారు. పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వసతుల వివరాలను మార్క్‌ఫెడ్ డిఎంని అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఉన్నాయా, ఫైర్ ప్రికాషన్స్ తీసుకున్నారా, రోడ్డు సదుపాయం ఉందా, రైతులకు వసతులు కల్పించారా లేదా వంటి అంశాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. పొగాకు కొనుగోలుకు సంబంధించి ఏ రైతుకు కేటాయించిన సమయంలో ఆ రైతు మాత్రమే పొగాకు చెక్కులు తీసుకువచ్చి కొనుగోలు అయ్యేటట్లు చూసుకోవాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పొగాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాల్సి ఉంటుందని చెప్పారు. ప్రతి రైతు 20 చెక్కులకు మించకుండా పొగాకు చెక్కులను తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వ వేర్హౌస్ కొనుగోలు కేంద్రాన్ని, అడుసుమల్లిలోని గోదాములను, వంకాయాలపాడు, ఇంకొల్లు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పొగాకు కేంద్రాలను పరిశీలించారు. పరిశీలన అంశాలకు సంబంధించి నివేదికం తయారు చేసి కలెక్టర్‌కు సమర్పిస్తానని చెప్పారు. ఆయన వెంట తహశీల్దారు బ్రహ్మయ్య, మార్క్‌ఫెడ్ డిఎం కరుణ, సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

విద్యా సామగ్రి బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పుట్టంరాజు శ్రీ రామచంద్రమూర్తి పుట్టినరోజు సందర్భంగా తిమ్మాయపాలెం ప్రాథమిక పాఠశాలకు రూ.7500 విలువైన విద్యా విషయిక సామాగ్రి సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎం పురుషోతమ్మ మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి తను పుట్టి పెరిగిన తిమ్మాయపాలెంలోని పాఠశాలలకు సహాయం చేయటంలో ముందుంటారని పేర్కొన్నారు. ఎంఇఒ అనంతు శ్రీనివాసరావు, జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పెంట్యాల గంగాధరరావు, రోటరీ అధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని, పాఠశాలకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ తను ఉద్యోగం చేస్తున్నప్పటి నుండి తమ ఇంటిలోని శుభకార్యక్రమాలను పాఠశాలలో సేవా కార్యక్రమాలుగా చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అలహరి హరిప్రసాద్, ట్రెజరర్ గురు శేఖర్, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, పువ్వాడ రామ కోటేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, కొల్లా భువనేశ్వరి, తమ్మన శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కోవి మల్లిఖార్జునరావు, మలాది కోటేశ్వరరావు, గాదె అంకయ్య, పి నాగమణి, సిపిఆర్ రమేష్, విద్యా కమిటీ ఛైర్మన్ రమాదేవి పాల్గొన్నారు.

‘తల్లికి వందనం’పై పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

‘తల్లికి వందనం’పై స్థానిక వైఆర్ ఉన్నత పాఠశాల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో గెలిచిన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయిపోటీలు సోమవారం నిర్వహించారు. వ్యాసరచన, చిత్ర లేఖనం, వకృతం, పాటలు, కథలు చెప్పడం వంటి విభా గాల్లో విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహిం చారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను అభినందించారు. సైన్స్ జిల్లా అధికారి ఎస్‌కె సాధిక్, ఎంఈఓ ఎంవి సత్యనారాయణ, రామయ్య, హెచ్‌ఎం రాజశేఖర్, నాగిరెడ్డి, మీర్జాన్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

కళాశాల స్థాయిలో విద్యార్థినులకు ఎయిడ్స్ నియంత్రణ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఎస్‌ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి దుర్గాప్రసాద్ అన్నారు. పట్టణంలో ఎస్‌ఎం జూనియర్ కళాశాల్లో రెడ్ రిబ్బన్ క్లబ్‌పై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ సంక్రమించే విధానం, వ్యాధి సోకితే చేయించుకోవాల్సిన పరీక్షలు, చికిత్స విధానం వంటి సందేహాలను సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సతీష్, రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ ఆఫీసర్ లావణ్య, బేబీ రాణి, లక్ష్మి తులసి, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ సిరి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - పంగులూరు, సంతమాగులూరు

సంతమాగులూరు మండలం వెల్లలచెరువు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పంగులూరు మండలంలోని రామకూరు గ్రామానికి చెందిన నల్లపాటి మల్లికార్జున (44) మృతి చెందారు. అత్తగారి గ్రామమైన వెల్లలచెరువుకు ట్రాక్టర్ తీసుకొని వెళ్ళాడు. ప్రమాద వశాత్తు ట్రాక్టర్ సైడ్ కాలంలోకి వెళుతుందని గమనించి ట్రాక్టర్ మీద నుండి మల్లికార్జున కిందకు దూకాడు. అయితే కిందకు దూకిన మల్లికార్జున తలపైగా ట్రాక్టర్ వెళ్లడంతో మల్లికార్జున అక్కడే దుర్మరణం పాలయ్యాడు. మల్లికార్జున ఇటీవల వరకు బళ్లారిలో వ్యవసాయం చేసేవాడు. అక్కడ నష్టాలు రావడంతో స్వగ్రామమైన రామకూరు చేరుకొని ఇక్కడ వ్యవసాయం చేస్తున్నాడు. అత్తగారి ఊరైన వెల్లలచెరువుకు ట్రాక్టర్ వేసుకొని బయలు దేరాడు. మృతి చెందిన మల్లికార్జునకు భార్య సుస్మిత, కుమారుడు ఆదిత్య, కుమార్తె రేష్మ ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంతమాగులూరు ఎస్‌ఐ పట్టాభిరామయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పంగులూరు : స్కూటీపై వేగంగా వెళుతూ అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించిన సంఘటన మండలంలోని జాగర్లమూడి వారిపాలెం జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. సొంత ఊరు చిలకలూరిపేట కాగా ఒంగోలులోని తమ బంధువుల ఇంట కార్యక్రమానికి వెళ్లి రెండు రోజులు అక్కడే ఉన్న అనంతరం సోమవారం గుంటూరులో విధులకు హాజరయ్యేందుకు వెళుతూ ప్రమాదానికి గురయ్యారు. గుంటూరులోని ఇన్కమ్ టాక్స్ ఆఫీసులో ఇన్స్‌పెక్టర్‌గా పని చేసే దాసరి కృష్ణ చైతన్య (52) సోమవారం ఉదయం ఒంగోలు నుండి స్కూటిపై గుంటూరుకు బయలుదేరాడు. జాగర్లమూడి వారిపాలెం వద్ద ఫ్లైఓవర్‌పై నుండి క్రిందికి దిగే ప్రదేశంలోకి రాగానే అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొన్నాడు. ప్రమాదంలో స్కూటీ నడుపుతున్న దాసరి కృష్ణ చైతన్య తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. రేణింగవరం పోలీసులు వచ్చి ప్రమాదాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మాట్లాడుతున్న ఎస్‌ఐ బాబురావు

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

మహిళలు, బాలికలు, చిన్నారులతో అసభ్యంగా ప్రవర్తించిన, ఈవిటీజింగుకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని అడవులదీవి ఎస్‌ఐ బాబురావు హెచ్చరించారు. అడవులదీవి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు వివిధ అంశాలపై సోమవారం అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు వివరించారు. మహిళల సంరక్షణ, బాలికలపై లైంగిక వేధింపులు, బాలికల భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఎక్కడైనా పాఠశాల, కళాశాల సమీపాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో పంచాయతీల అభివృద్ధిపై మండల స్థాయి అధికారులకు సామర్థ్యం, నిర్వహణపై మంగళవారం శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జ్యోతిర్మయి తెలిపారు. శిక్షణకు మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములు కావాలని కోరారు.

అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అర్జీలు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్‌పి తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 55 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్‌పి విన్నవించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు ఇతర పలు సమస్యలపై వచ్చిన ప్రజల అభ్యర్థనలను ఎస్‌పి కూలంకషంగా విని, అర్జీలను పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి అర్జీదారుల త్వరితగతిన చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్‌పి రామాంజనేయులు, చీరాల డిఎస్‌పి మోయిన్ , పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో దామచర్ల సత్య ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-టంగుటూరు

మల్లికార్జున స్వామి దర్శనంలో దామచర్ల సత్య

రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్లను సోమవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యే పూజలు నిర్వహించారు. తొలుత దేవాలయ అధికారులు. వేద పండితులు ఆలయ మర్యాదలతో దామచర్ల సత్యకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాయపాటి జీవన్, మద్దినేని సురేష్, నెక్కంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే ధ్యేయం

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఇంటి ంటి ప్రచారంలో మంత్రి స్వామి

పేదరికం లేని సమాజమే ధ్యేయమని, అందు కోసం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. శింగరాయకొండ మండలం సోమరాజు పల్లి పంచాయతీ పరిధిలోని తిరుమల పట్టాభి నగర్‌లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంంగా మంత్రి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన దుర్మార్గం సాగిందని వివరించారు. దళిత గిరిజనుల అభివృద్ధి కోసం తాము పనిచేస్తున్నామని వివరించారు. పేదరికం లేని సమాజం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కషి చేస్తున్నారని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కృష్ణ, మించల బ్రహ్మయ్య, శీలం సుబ్రహ్మణ్యం, నర్రా రాంబాబు, వేల్పుల వెంకట్రావు, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, నక్క బ్రహ్మేశ్వరరావు, చిగురుపాటి శేషగిరి, టిడిపి ఒంగోలు పార్లమెట్ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిరుమల పట్టాభి నగర్‌లో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్‌ను మంత్రి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలోని గ్రామంలో అత్యధికంగా సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.జయమణి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ పుల్లారావు, ఎపిఎం భాగ్యలక్ష్మి, ఎపిఒ సుభాషిని, వేల్పుల సింగయ్య, మించాల బ్రహ్మయ్య, చీమకుర్తి కృష్ణ, శీలం సుబ్రహ్మణ్యం, నర్రా రాంబాబు, వేల్పుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు త్వరితగతిన పరిష్కరించండి

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యు అధికారి బి.చిన ఓబులేసుతో కలిసి ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. నిబంధనల మేర ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తు దారుడికి తెలియ జేయాలన్నారు. అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ తెలిపారు.

వాకర్స్‌కు మంచినీటి సదుపాయం కల్పించాలి

ఒంగోలు మామిడి పాలెం ఎస్ఎస్ ట్యాంక్ మీద వాకర్స్ కోసం మంచినీటి సదుపాయం కల్పించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ నూకతోటి రవికుమార్, అట్లూరి రాఘవులు, ఎ.రామ సుబ్బారావు అర్జీ ఇచ్చారు. ఈ విషయమై గత నెల 23, 30 తేదీల్లో అర్జీ ఇచ్చామని, ఒకసారి ఆర్వో ప్లాంట్ కోసం, రెండోసారి అంచనాలు తయారు చేసి టెండర్ ప్రక్రియ ద్వారా పనిని త్వరిత గతిన పూర్తి చేస్తామని కార్పొరేషన్ అధికారులు చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, పార్థసారథి, విజయజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు డ్రైవర్ బాధ్యత కీలకం : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న ఎప్‌పి తుషార్ దూడి

పోలీస్ విధుల్లో డ్రైవర్ బాధ్యత కీలకమని ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. జిల్లా పరిధిలోని పోలీస్ వాహన డ్రైవర్లకు 'డ్రైవర్ ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్'ను సోమవారం ప్రారం భించారు. శిక్షణలో భాగంగా ప్రదర్శించిన వాహన విడిభాగాలను ఎస్‌పి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అధునాతన డ్రైవింగ్ నైపుణ్యాలను అభివద్ధి చేయడం, ప్రమాద నివారణ సాంకేతికతలు, వాహనాల నిర్వహణ, వివిఐపి కాన్వాయ్ ప్రోటోకాల్స్ తదితర అంశాలపై ఈ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఈనెల 10 వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలన్నారు. ప్రధానంగా మానవ తప్పిదాలు, వాహన నిర్వహణ లోపాల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని తెలిపారు. వాహనాల పనితీరు, బ్రేక్‌లు, టైర్ల వంటి అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి డ్రైవర్ తన వాహనం పరిస్థితిని సరిగ్గా తెలుసుకొని, వాహనం ఎంత వేగంలో నడపాలో స్పష్టంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. నిద్రమత్తులో వున్నప్పటికీ వాహనం నడపగల మనే ఓవర్ కాన్ఫిడెన్స్ ప్రమాదకరమని గుర్తించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు మనం పాటించినా, ఎదుటివారు పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరగవచ్చని, అందువల్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి పి.విజయ సారథి, బాపట్ల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ భాను వెంకట రంగారావు, ఎంటి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'సూర్య ఘర్' లక్ష్యాలను పూర్తి చేయాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రభుత్వం నిర్దేశించిన సూర్య ఘర్ లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిఎం సూర్యఘర్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డివిజనల్ అభివృద్ధి అధికారులు సంయుక్తంగా కషి చేయాలన్నారు. పిఎం సూర్య ఘర్ రిజిస్ట్రేషన్‌లో ముందంజలో ఉన్న జె. పంగులూరు, నగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులను కలెక్టర్ అభినందించారు. సూర్యఘర్ రిజిస్ట్రేషన్లలో వెనుబడి ఉన్న సంతమాగులూరు, మార్టూరు, కొరిశపాడు, కొల్లూరు, బాపట్ల, వేమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులను లక్ష్యాలు చేరుకోక పోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, గహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా మేనేజర్ శివ పార్వతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి ,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పథకం పనులు పరిశీలన

ప్రజాశక్తి చీమకుర్తి

పనులను పరిశీలిస్తున్న జడ్‌పిటిసి

మండల పరిధిలోని కెవి.పాలెంలో తాగునీటి పథకం నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నట్లు జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు తెలిపారు. పథకం త్వరలో ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. మర్రిపాలెం సమీపంలో మంచినీటి పథకం నిర్మాణ పనులను చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ పాలడుగు వెంకటనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శాంతి ప్రియ, కాంట్రాక్టర్ హరిబాబుతో కలిసి జడ్‌పిటిసి సోమవారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన మంచినీటి పథకం వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కెవి పాలెం, ఏలూరి వారి పాలెం గ్రామాలకు తాగునీరు అందించనున్నట్లు తెలిపారు.